బంపర్ మెజార్టీతో గెలుస్తాం

- 175 స్థానాలు కైవసం చేసుకుంటాం
- కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి వెల్లడి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు బంపర్ మెజార్టీతో గెలుస్తామని, జగనన్న చెప్పిన విధంగా 175 స్థానాలు కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థులు బంపర్ మెజార్టీతో గెలవడమే కాక 175 స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. 13న జరిగిన ఓటింగ్‌లో సరళిని చూస్తుంటే ప్రజలకు జగనన్నపై నమ్మకం, విశ్వాసం సడలలేదన్నారు. ఉదయం 6 గంటలకే మహిళలు బారులు తీరారని, ఇదంతా చూస్తుంటే ప్రజలంతా ఏకతాటి పైకి వచ్చి జగనన్నను రెండో సారి సీఎం చేస్తున్నారని అనిపిస్తుందన్నారు. వైఎస్సార్ సీపీపై ప్రతిపక్షాలు ఎన్ని అభాండాలు వేసినా ప్రజలు నమ్మలేదన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనేది కేంద్ర ప్రభుత్వంలోని అంశం అన్నారు. మన రాష్ట్రంలో రీ సర్వే పూర్తి కావడంతో ఈ చట్టం వినియోగంలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో తాలూకాకు ఒక సర్వేయర్ ఉంటారని, వారు భూ రీసర్వే పూర్తి చేశాక ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లోకి వస్తుందన్నారు. ఏపీలో జగనన్న ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా భూ రీసర్వే త్వరగా పూర్తి అయిందన్నారు. పేద ప్రజలకు భూములు ఇవ్వడమే జగనన్నకు తెలుసని, ప్రజలు భూములు లాక్కోవడం తెలియదన్నారు. రామోజీరావు, ఇతర పత్రికల యాజమాన్యాలు యాక్ట్ పూర్తిగా చదివి వార్తలు ప్రచురించాలని, పచ్చ మీడియా బాబు చెప్పిందే అచ్చు వేస్తున్నారని మండి పడ్డారు. ప్రతి పక్షాలు ఏవైన లోపాలు ఉంటే సరిదిద్దాలే గాని ఇలా వక్రీకరించ కూడదని హితవు పలికారు. చాలా మందికి వారి వంశస్థుల పేర్లపైనే భూములు ఉన్నాయని, ఈ యాక్ట్ ద్వారా వారి పేర్లపై భూములు మారుతాయన్నారు. 2016లో చుక్కల భూములు రిజిస్టర్ చేయవద్దని బాబు జీఓ జారీ చేశారని, జగనన్న ప్రభుత్వం వాటిని రెగ్యులరైజ్ చేసి రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయడానికే ఈ యాక్ట్ వచ్చిందన్నారు. డీబీటీ ద్వారా ప్రజలకు అనేక పథకాలు చేరాయని, జగనన్న పనితీరుతో నెంబర్ వన్ సీఎం అని అన్ని సర్వేలు చెబుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గ నాయకుడు సాయినాథ శర్మ మాట్లాడుతూ 85 శాతం మంది వైఎస్సార్ సీపీ వైపే మొగ్గు చూపారన్నారు. ఇండస్ట్రీస్ స్టేట్ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డి మాట్లాడుతూ 20వేల మెజార్టీతో రవీంద్రనాథ్‌రెడ్డి గెలుస్తారన్నారు. హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ ద్వారా అన్ని హామీలిచ్చిన మహిళలు బాబును నమ్మలేదన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు ఆగలేదన్నారు. జగనన్నపై నమ్మకం, విశ్వాసంతోనే మహిళలు, వృద్ధులు ఓట్లు వేయడానికి వచ్చారన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బుసిరెడ్డిపల్లెలో శ్రీనివాసుల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటాం

వీరపునాయునిపల్లె : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బుసిరెడ్డిపల్లె, వెంకటాపురం గ్రామాల్లో ఆయన పర్యటించి తెలుగుదేశం పార్టీకి చెందిన అల్లరి మూకల దాడిలో గాయపడ్డ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని మీకు అండగా పార్టీ ఉంటుందన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్నా కూడా ఎస్ఐ వెంకటరెడ్డి వారిపై చర్యలు తీసుకోకుండా వైసీపీ కార్యకర్తలను బూతులు తిట్టడంతో పాటు కొట్టడం జరిగిందన్నారు. ఎస్ఐ వెంకటరెడ్డిపై జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అల్లర్లకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, జేఏసీ కన్వీనర్ మహేంద్రారెడ్డి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధినేత సాయినాథ శర్మ, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఓటర్లు ఆదరించారు

రాష్ట్రంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిస్థాయిలో ఆదరించారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు ఉదయం 6 గంటల నుంచే వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు ఇష్టపడి కష్టపడి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు ప్రత్యేకంగా ఆయన అభినందనలు తెలియజేశారు. కమలాపురం నియోజకవర్గంలో మూడవ సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ మహేంద్రారెడ్డి, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి ధన్యవాదాలు


మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సహకరించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి.. అలాగే పోలింగ్ అధికారులకు, ఏజెంట్లకు, బూత్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఓటింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఓటర్ మహాశయులకు, మహిళలకు, వృద్ధులు, వికలాంగులు, యువత, అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.


ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి

సింహాద్రిపురం : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డి తెలిపారు. మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, అలాగే పోలింగ్ అధికారులకు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు, ఏజెంట్లకు, బూత్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఓటింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఓటరు మహాశయులకు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.


మండల ఇన్‌చార్జి చవ్వా దుశ్యంత్‌రెడ్డి

పులివెందుల రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి చవ్వా దుశ్యంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె, కొత్తపల్లె, అచ్చవెల్లి, ఎర్రిపల్లి, కనంపల్లి, రాగిమానుపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, యువకులు, గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నందుకు, అలాగే ప్రశాంత పోలింగ్‌కు సహకరించిన గ్రామాల్లోని పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించిన బూత్ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

తొండూరు : సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మండల ప్రజలు పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్నందుకు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి మధురెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం పులివెందులలోని ఆయన తన నివాసంలో తొండూరు మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డితో పాటు పలువురు మండల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 86 శాతం ఓట్లు పోలై అందులో వైఎస్సార్‌సీపీకి అధికంగా మొగ్గుచూపారని ఆయన వివరించారు. మండలంలో 26 పోలింగ్ బూత్‌లకు సంబంధించి 19,296 ఓట్లకుగాను 16,427 ఓట్లు పోలయ్యాయన్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభం నుంచి పూర్తయ్యేవరకు పాల్గొన్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు.


మాట్లాడుతున్న వైఎస్ మధురెడ్డి

పులివెందుల నియోజకవర్గంలో ఓటింగ్ ఇలా..

పులివెందుల : నియోజకవర్గంలోని ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా స్త్రీలు, పురుషుల ఓట్ల వివరాలు, పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి.

సింహాద్రిపురం : మండలంలో పురుషులు 12,539, స్త్రీలు 13,402, ట్రాన్స్‌జెండర్ ఒక ఓట్లు ఉండగా మొత్తం 25,942 ఓట్లకు గానూ 22,480 ఓట్లు పోల్ అయ్యాయి. 86.6 శాతం పోలింగ్ నమోదైంది.

లింగాల : మండల వ్యాప్తంగా పురుషులు 11,725, స్త్రీలు 11,990, మొత్తం 23,715 ఓట్లకు గానూ 21,201 ఓట్లు ఫోల్ అయి 89.40 శాతం పోలింగ్ నమోదైంది.

పులివెందుల : మండల వ్యాప్తంగా పురుషులు 31,091, స్త్రీలు 34,028, ఇతరులు 14 మొత్తం 65,133 ఓట్లకు గానూ 49,757 ఓట్లు పోల్ అయి 76.39 శాతం పోలింగ్ నమోదైంది.

వేముల : మండల వ్యాప్తంగా పురుషులు 10,985, స్త్రీలు 11,358, మొత్తం 22,343 ఓట్లకు గానూ 19,373 ఓట్లు పోల్ అయి 86.71 శాతం పోలింగ్ నమోదైంది.

తొండూరు : మండల వ్యాప్తంగా పురుషులు 9,482, స్త్రీలు 9,814 మొత్తం 19,296ఓట్లకు గానూ 16,553 ఓట్లు పోల్ అయి 85.78 శాతం పోలింగ్ నమోదైంది.

వేంపల్లి : మండల వ్యాప్తంగా పురుషులు 22,361, స్త్రీలు 23,558, ఇతరులు 3 మొత్తం 45,922 ఓట్లకు గానూ 35,546 ఓట్లు పోల్ అయి 77.41 శాతం పోలింగ్ నమోదైంది.

చక్రాయపేట : మండల వ్యాప్తంగా పురుషులు 13,544, స్త్రీలు 13,791, ఇతరులు 1 మొత్తం 27,336 ఓట్లకు గానూ 21,923 ఓట్లు పోల్ అయి 80.20 శాతం పోలింగ్ నమోదైంది.

ప్రజా పీఠంతో ప్రజలకు న్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ లావణ్య

కమలాపురం : ప్రజా పీఠంతో ప్రజలకు న్యాయం జరుగుతుందని కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎస్.లావణ్య తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 29న జరిగే లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కక్షిదారులతో వేరు వేరుగా మాట్లాడి రాజీ మార్గం వలన జరిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. కక్షలు, కార్పణ్యాలను లోక్ అదాలత్ దూరం చేస్తుందన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకున్న తర్వాత ఇరు పార్టీలు స్నేహభావంతో ఉంటారన్నారు. న్యాయవాదులు మధ్యవర్తిత్వం వహించి కక్షిదారుల కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుష్పరాజు, సహాయ కార్యదర్శి ఉదయ్ కిరణ్, న్యాయవాదులు నారాయణరెడ్డి, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి వ్యాఖ్యలు హాస్యాస్పదం


సమావేశంలో మాట్లాడుతున్న లింగాల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల : పులివెందుల టీడీపీ నాయకుడు బీటెక్ రవి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అతని వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని లింగాల మండల వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, వివేక్‌లు తెలిపారు. మంగళవారం సాయంత్రం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందులలో ప్రశాంతంగా ప్రజలు ఓటుహక్కు వినియోగించుకున్నారని.. ఆ ప్రభావం ఏమిటో జూన్ 4వ తేదీన ప్రజలు బీటెక్ రవికి రుచిచూపిస్తారన్నారు. ఎప్పుడూ అసత్యపు ఆరోపణలు చేయడం బీటెక్ రవికి పరిపాటిగా మారిందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి అఖండ మెజార్టీతో గెలుస్తారనడంలో ఎలాంటి సందేహంలేదన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా ఎన్నికల కమిషనర్ ద్వారా చంద్రబాబు అడ్డుకున్నారన్న విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. తెలుగుదేశం పార్టీ ఏజెంట్లను ప్రలోభపెట్టవలసిన అవసరం వైఎస్సార్ సీపీకి ఎంతమాత్రం అవసరం లేదన్నారు. గడచిన 40 ఏళ్లుగా పులివెందుల ప్రజలు వైఎస్ కుటుంబానికి పట్టం కడుతున్నారన్నారు. వైఎస్ కుటుంబం పులివెందుల ప్రజలను గుండెల్లో పెట్టుకొని వారి బాగోగులు చూసుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి ఏనాడైనా ఒక్కరూపాయి నిధులు వెచ్చించలేదన్నారు. బీటెక్ రవి తన ఎమ్మెల్సీ పదవికాలంలో తన సొంత గ్రామం కసనూరును కూడా అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. సోమవారం జరిగిన ఎన్నికలలో నియోజకవర్గంలోని ఏ పోలింగ్ కేంద్రంలోనైనా తెలుగుదేశంపార్టీకి మెజారిటీ వస్తుందా అని సవాల్ విసిరారు. కేవలం బీటెక్ రవి తన ఉనికి కాపాడుకునేందుకు వైఎస్ జగన్, వైఎస్ అవినాష్‌రెడ్డిలపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని వారు తెలిపారు.

కమలాపురం నియోజకవర్గంలో 84.44శాతం పోలింగ్

- మొత్తం ఓటర్లు 2,04,169
- పోలైన ఓట్లు 1,72,401
- కమలాపురం మండలం తురకపల్లెలో అత్యధికంగా 98.05శాతం
- చెన్నూరు పట్టణం 65వ బూత్‌లో అత్యల్పంగా 66.77శాతం నమోదు
- స్ట్రాంగ్ రూంలకు తరలించిన ఈవీఎంలు


లోడింగ్ అనంతరం వాహనాల్లో తరలిస్తున్న దృశ్యం

కమలాపురం : నియోజకవర్గంలో 2019 కంటే ఇప్పుడు పోలింగ్ శాతం పెరిగిందని అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో 84.44శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్ఓ గణేష్‌కుమార్ తెలిపారు. నియోజకవర్గంలో కమలాపురం మండలంలోని తురకపల్లెలో అత్యధికంగా 98.05శాతం పోలింగ్ నమోదు కాగా, చెన్నూరు పట్టణంలోని 65వ బూత్‌లో అత్యల్పంగా 66.77 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. కమలాపురం మండలంలోని తురకపల్లెలో అత్యధిక శాతం పోలింగ్ నమోదు కాగా, కోగటం 4వ బూత్‌లో అత్యల్పంగా 70.14శాతం పోలింగ్ నమోదు అయింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 2,04,169 ఓట్లు ఉండగా సోమవారం జరిగిన పోలింగ్‌లో 1,72,401 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 83,861 మంది పురుషులు ఉండగా, 88,528 మంది మహిళలు, ఇతరులు 12 మంది ఉన్నారు. కాగా ప్రతి మండలంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఓట్లు వేశారు. సీకేదిన్నె మండలంలో పురుషుల కంటే 1464 మంది మహిళలు ఎక్కువగా ఓటు వేశారు. వల్లూరులో అత్యల్పంగా పురుషుల కంటే 113 మంది మహిళలు ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఉన్నారు. అలాగే కమలాపురంలలో పురుషుల కంటే 1360 మంది మహిళలు ఎక్కువగా ఓటేశారు. అలాగే చెన్నూరులో 819 మంది, వీఎన్‌పల్లెలో 510 మంది, పెండ్లిమర్రిలో 401 మంది ఎక్కువగా ఓట్లు వేశారు.

భద్ర పరిచిన ఈవీఎంలు

పోలింగ్ పూర్తి చేసిన ఈవీఎంలను శుక్రవారం భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఆర్ఓ గణేష్ కుమార్, ఏఆర్ఓ సుబ్రహ్మణ్యాల పర్యవేక్షణలో ప్రత్యేక వాహనాల్లో 251 ఈవీఎం, వీవీ ప్యాట్‌లను నింపి సీల్ చేసి కడపలోని స్ట్రాంగ్ రూములకు తరలించారు. భారీ భద్రత నడుమ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి స్ట్రాంగ్ రూములకు వాటిని తరలించారు.

కమలాపురం నియోజకవర్గంలో పోలైన ఓట్ల వివరాలు

మండలం	మొత్తం ఓట్లు	పోలైనఓట్లు	పురుషులు	మహిళలు	ఇతరులు
కమలాపురం	41200	34848	16742	18102	4
చెన్నూరు	30803	25661	12419	13238	4
వల్లూరు	22562	19959	9923	10036	0
వీఎన్ పల్లె	25162	21977	10733	11243	1
పెండ్లిమర్రి	35733	31206	15402	15803	1
సీకేదిన్నె	48709	38750	18642	20106	2
మొత్తం	204196	172401	83861	88528	12


కమలాపురంలో వాహనంలోకి ఈవీఎంలు లోడింగ్ చేస్తున్న సిబ్బంది

పెద్దముడియంలో 92.75 శాతం నమోదు

పెద్దముడియం : మండలంలో 92.75 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 25,074 మంది ఓటర్లు ఉండగా 22,997 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఎర్రగుంట్లలో 88 శాతం పోలింగ్ నమోదు

ఎర్రగుంట్ల : మండలం వ్యాప్తంగా 88.45 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 59,857 ఓటర్లు ఉండగా ఇందులో 52,944 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 27,862, పురుషులు 25,082 మంది ఓటు వేశారు. మహిళలే ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జమ్మలమడుగులో 86.68 శాతం పోలింగ్ నమోదు

జమ్మలమడుగు : నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 86.68 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 2,10,241 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని మొత్తం ఆరు మండలాల్లో 2,42,556 మంది ఓటర్లు ఉండగా అందులో 1,02,789 మంది పురుషులు, 1,07,449 మంది స్త్రీలు, థర్డ్ జెండర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో అత్యధిక ఓటింగ్ శాతం కలిగిన నియోజకవర్గం జమ్మలమడుగుగా నమోదైంది.

పెద్దముడియం గ్రామం	మొత్తం ఓట్లు	పోలయిన ఓట్లు
కొండసుంకేసుల	1635	1547
దిగువ కల్వటాల	1186	1095
పాపాయపల్లె	763	713
సుద్దపల్లె	1777	1621
జంగాలపల్లె	2101	1857
జె.కొట్టాలపల్లె	991	906
ఉప్పలూరు	222	203
పెద్దముడియం	1874	1698
పాలూరు	1457	1314
నాగరాజుపల్లె	232	199
బి.టి.పాడు	983	910
చిన్నముడియం	451	433
ఉలవపల్లె	362	331
చిదిపిరాళ్లదిన్నె	319	302
గరిశలూరు	286	272
నెమళ్లదిన్నె	1076	1019
బలపనగూడూరు	343	309
ఎన్.కొట్టాలపల్లె	821	753
చిన్నపసుపుల	454	420
మేడిదిన్నె	438	412
గుండ్లకుంట	1143	1071
భీమగుండం	876	802
భూతమాపురం	406	370
పెద్దపసుపుల	3981	3609
జె.కొత్తపల్లె	901	811
ఉలవపల్లె	362	331


• ఈతతో.. సరదా



పులివెందుల రూరల్ : ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ఉక్కపోతకు ఉండలేక.. ఉపశమనం కోసం కాలువల వద్దకు వెళ్లి సరదా.. సరదాగా ఈత కొడుతున్నారు. పులివెందుల ప్రాంత ప్రజలు, చిన్నపిల్లలు సైతం ఇలా సరదాగా ఈత కొడుతున్న దృశ్యాలను సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది. చిన్నపిల్లలు సైకిల్ ట్యూబ్‌లు, క్యాన్‌లు కట్టుకుని ఈత కొడుతున్నారు.


ఈతకొడుతున్న చిన్నారులు, పెద్దలు

దాహం తీర్చుకుంటున్న వానరం



మండల పరిధి మోట్నూతలపల్లెలోని పాఠశాలలో ఉన్న కుళ్లాయికి చుక్కచుక్క నీరు వస్తుండటంతో వాటితో వానరం తన దాహం తీర్చుకుంటున్న దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది.
పులివెందుల రూరల్

నివాళులు


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలోని గూడవాండ్లపల్లి, బుగ్గలపల్లి దళితవాడలలో ఇరువురు వైఎస్సార్ సీపీ నాయకులు అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి మృతులు రామాంజనేయరెడ్డి, ప్రకాశం పార్థివ దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సదానందరెడ్డి, నీలకంఠారెడ్డి, గూడ రాజశేఖర్‌రెడ్డి, గూడా కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

వికలాంగుల సంఘం ఉపాధ్యక్షుడిగా నాగరాజు

వీరపునాయునిపల్లె : ఆంధ్రప్రదేశ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా పాలగిరి గ్రామానికి చెందిన కన్నెలూరు నాగరాజు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ ద్వారా మంగళవారం నియామక పత్రం అందినట్లు నాగరాజు తెలిపారు. మండలంలోనే కాకుండా జిల్లాలో ఉన్న వికలాంగులు ఎవైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.